www.kalamjyothi.com

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

శనివారం
10.10.2026

సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

ప్రకృతిని పరమాత్ముడిగా భావిస్తూ తీరొక్క పూలతో ఆదిపరాశక్తిని ఆరాధించే తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల ప్రతీక బతుకమ్మ పండుగ. నేటి మహాలయ అమావాస్య 'ఎంగిలిపూల బతుకమ్మ'తో మొదలై దుర్గాష్టమి నాటి 'సద్దుల బతుకమ్మ' వరకు తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పూల సంబరం వెనుక తరతరాల ఆచారం, ఆడపడుచుల ఐక్యత, రోజుకో విశిష్టమైన నైవేద్యం సమర్పించే గొప్ప ఆంతర్యం దాగి ఉంది. పల్లె పల్లెనా గౌరమ్మను కొలుస్తూ ఆడబిడ్డలు పాడే పాటలు, ఆడే కోలాటాలు మన గ్రామీణ జీవన సౌందర్యాన్ని, పల్లె ప్రేరణను ప్రతిబింబిస్తాయి. మట్టి, పూలు, నీటిని ఆరాధిస్తూ సాగే ఈ పండుగ మానవ సంబంధాలను పెనవేస్తూ భావితరాలకు మన వారసత్వాన్ని అందించే అద్భుత వేడుకగా నిలుస్తుంది.

- కలంజ్యోతి బ్యూరో

- బతుకమ్మ పండుగ ఆంతర్యం అమోఘం
- ప్రకృతిని ఆరాధించే పూల సంబరం
- తొమ్మిది రోజులు రోజుకో నైవేద్యం
- సాంస్కృతిక వారసత్వానికి నిలువెత్తు రూపం
- ఆడపడుచుల ఐక్యతకు సజీవ సాక్ష్యం
- తరతరాల ఆచారాలకు జీవధార
- సద్దుల పండుగతో ముగిసే వేడుకలు



2 లో..





4 లో

వెళ్లి రావమ్మా బొడ్డెమ్మా..

మళ్లీ రావమ్మా..

" తెలంగాణ పల్లె జీవన సౌందర్యానికి, ప్రకృతితో ముడిపడిన జానపద సంస్కృతీ సంప్రదాయాలకు సజీవ ప్రతీక బొడ్డెమ్మ పండుగ. పూలు, మట్టిని పవిత్రంగా భావిస్తూ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో గౌరమ్మను కొలిచి, ఆటపాటలు, కోలాట నృత్యాల నడుమ సామూహిక ఐక్యతను చాటుతూ జలాశయాల్లో నిమజ్జనం చేసే విశిష్టమైన ఆచారం ఇది. తరతరాలుగా వస్తున్న ఈ గ్రామీణ సంస్కృతి కేవలం పూజలకే పరిమితం కాకుండా, ఆడబిడ్డల ఆత్మీయతను, పల్లెల్లోని సాంఘిక జీవన వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. పర్యావరణాన్ని కాపాడుతూ, ప్రకృతినే దైవంగా ఆరాధించే గొప్ప సందేశాన్ని భావితరాలకు అందించే అద్భుతమైన జానపద వేడుకగా బొడ్డెమ్మ నిలుస్తుంది. "

- కలంజ్యోతి బ్యూరో

ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు



సంస్కృతికి అద్దం పట్టే పండుగ: సీఎం రేవంత్ రెడ్డి

ఆత్మగౌరవానికి ప్రతీక: మాజీ సీఎం కేసీఆర్

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 09) : బతుకమ్మ పండుగ తెలంగాణ విశిష్ట సంస్కృతికి నిదర్శనమని, ప్రకృతిని ఆరాధించే అత్యున్నత సంప్రదాయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు, మహిళలకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పూల ఉత్సవాలను ఆడపడుచులంతా ఆనందోత్సాహాలు, సంప్రదాయ నృత్యాలతో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తీరొక్క పూలతో గౌరమ్మను కొలవడం ప్రజల మధ్య ఐక్యతను, సామూహిక

మిగతా 2లో..





హైడ్రా పేరుతో వసూళ్లు

- డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయండి
- ఏసీబీ 1064, హైడ్రా 1070 టోల్‌ఫ్రీ నంబర్లు

2 లో

- డిసెంబర్ 31లోగా సురక్షిత ప్రాంతాలకు హాస్టళ్లు
- మున్సిపాలిటీల విజ్ఞప్తి మేరకే కూల్చివేతలు : హైడ్రా

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
శనివారం 10.10.2026
2
www.kalamjyothi.com

అంగన్వాడీల సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



కలంజ్యోతి, నర్సాపూర్ (అక్టోబర్ 10) : మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి శిశువు జన్మించిన తర్వాత కూడా తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు అంగన్వాడీ టీచర్లు నిరంతరం కృషి చేస్తూ అద్భుతమైన సేవలు అందిస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి కొనియాడారు. నర్సాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్థాయి పోషణ మాసం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను అభినందించారు. అనంతరం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పోషణ మాసం సందర్భంగా పలు కార్యక్రమాల ద్వారా ప్రజలందరికీ పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్నారని, ఆరోగ్యం, పోషణ విషయంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. డీడబ్ల్యూఓ హేమాభార్గవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బయట లభించే జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, ఇంట్లోనే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసి పిల్లలకు అందించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు. గతంలో తీవ్ర పోషకాహార లోపంతో బాధపడిన పిల్లలను సాధారణ బరువు స్థాయికి తీసుకురావడంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిన సేవలు, తాము సాధించిన విజయాలను వివిధ మండలాల నుంచి వచ్చిన తల్లులు వివరించారు. పోషణ మాసంలో ఉత్తమంగా పనిచేసిన అంగన్వాడీ టీచర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం నర్సాపూర్ బస్టాండ్‌లో బాలింతల కోసం ఏర్పాటు చేసిన పాలిచ్చే కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ, ఆర్బీఎస్కే డాక్టర్ శ్రీలత, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన తల్లులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీకి గాలిపల్లి విద్యార్థినులు





కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 10) : రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని, వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు ఆకాంక్షించారు. గాలిపల్లి ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న కేశవేణి అన్విత, ఎంద్ర సంజన రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 29న వేములవాడలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ఈ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను హెచ్ఎం మేకల పావని, గ్రామ సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులు, గ్రామస్తులు అభినందించారు.

రాజకీయాల్లో యువత ముందంజలో ఉండాలి

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: బండి హరీష్

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 09) : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, రాజకీయాల్లో యువత ముందంజలో ఉండాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. చెన్నారావుపేట మండలం ఎల్లాయగూడెం గ్రామంలో బండి హరీష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేయడంతో పాటు హక్కుల కోసం పోరాడాలని, గ్రామాల అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తూ పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవాలని సూచించారు. అనంతరం యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బొమ్మరబోయిన కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా గుర్రాల వీరేష్, ప్రధాన కార్యదర్శిగా భాషబోయిన మహేష్, సోషల్ మీడియా బాధ్యుడిగా మంచాల అమరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జినుకల కనుకమల్లు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భాషబోయిన రమేష్, ఉపసర్పంచ్ పానిగంటి కొమురయ్య, మాజీ ఎంపీటీసీ భాషబోయిన వెంకన్న, మంచాల సదయ్య, ఎదురబోయిన భద్రయ్య, భాషబోయిన బిక్షపతి, కర్రే రాజకుమార్, బత్తిని వీరన్న, పానిగంటి ప్రభాకర్, పుటికల రాజు, భాషబోయిన మహేందర్, నూకల ముత్తయ్య, టేకుల బాబు, భాషబోయిన జనార్దన్, కర్రే శ్రీను, పోతరాజు దిలీప్, భాషబోయిన జైహింద్, భాషపాక అర్జున్, అరకాల భరత్ పాల్గొన్నారు.



సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

కలంజ్యోతి బ్యూరో (అక్టోబర్ 10) : గులాబీ, బంతి నుంచి అడవిలో విరిసే తంగేడు, గునుగు వరకు ప్రకృతి ప్రసాదించిన ప్రతి పువ్వును పేర్చి పూజించే శక్తి స్వరూపిణి బతుకమ్మ. కుటుంబ క్షేమం, సౌభాగ్యం కోసం ఆడపడుచులంతా ఒక్కచోట చేరి కొలిచే పరాశక్తిగా గౌరమ్మ నిలుస్తుంది. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని, జానపద జీవన వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ఈ తొమ్మిది రోజుల పూల ఉత్సవం నేటి నుంచి అంబరాన్నంటనుంది. తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలు, ఆడబిడ్డల కష్టసుఖాలు పాటల రూపంలో పల్లెల్లో మార్మోగనున్నాయి.

తొమ్మిది రోజుల నైవేద్యాల వైభవం

బతుకమ్మ ఉత్సవాల్లో రోజుకో రకమైన నైవేద్యాన్ని సమర్పిస్తూ మహిళలు భక్తితో కొలుస్తారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమయ్యే 'ఎంగిలిపూల బతుకమ్మ' నాడు బెల్లం, పుట్నాల పప్పును నివేదిస్తారు. రెండో రోజు 'అటుకుల బతుకమ్మ'కు అటుకులు, మూడో రోజు 'ముద్దపప్పు బతుకమ్మ'కు పప్పు, బెల్లంతో చేసిన ప్రసాదాన్ని అర్పిస్తారు. నాలుగో రోజు నానబెట్టిన బియ్యంతో 'నానబియ్యం బతుకమ్మ', ఐదో రోజు బియ్యప్పిండి అట్లతో 'అట్ల బతుకమ్మ'ను ఆరాధిస్తారు. ఆరో రోజు అలసిన గౌరమ్మకు విశ్రాంతినిస్తూ 'అలిగిన బతుకమ్మ'గా భావించి పూజలు నిలిపివేస్తారు. ఏడో రోజు బియ్యప్పిండితో వేపకాయల ఆకారంలో వంటకాలు చేసి 'వేపకాయల బతుకమ్మ', ఎనిమిదో రోజు వెన్న, నువ్వులు, బెల్లంతో 'వెన్నముద్దల బతుకమ్మ'ను కొలుస్తారు. ఇక చివరి రోజైన 'సద్దుల బతుకమ్మ' నాడు తీరొక్క పూలతో భారీ బతుకమ్మలను పేర్చి, ఐదు రకాల చిత్రాన్నాలను నైవేద్యంగా సమర్పిస్తూ వేడుకలను అత్యంత వైభవంగా ముగిస్తారు.



ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు

▶▶ మొదటిపేజీ తరువాయి

జీవన సౌందర్యాన్ని చాటిచెబుతుందని వివరించారు. మహిళల ఆత్మగౌరవానికి, సామాజిక ఐక్యతకు బతుకమ్మ ప్రతీక అని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తమ తొలి ప్రభుత్వ హయాంలోనే బతుకమ్మకు రాష్ట్ర పండుగ హోదా కల్పించామని, కోట్లాది మంది ఆడబిడ్డలకు చీరల పంపిణీతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని గుర్తుచేశారు. ప్రకృతి దీవెనలతో తెలంగాణ ఆడపడుచుల జీవితాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

హైడ్రా పేరుతో వసూళ్లు

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 09) : హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పేరును అడ్డం పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సంస్థ హెచ్చరించింది. అక్రమ నిర్మాణాలు, కూల్చివేతల పేరుతో కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు దండుకుంటున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు, తమకు అందిన ఫిర్యాదులపై హైడ్రా శుక్రవారం ఒక అధికారిక ప్రకటనలో తీవ్రంగా స్పందించింది. అక్రమ కట్టడాలు, అనుమతి లేని నిర్మాణాలపై హైడ్రా ఎక్కడా నేరుగా తనిఖీలు చేసి సొంతంగా చర్యలు చేపట్టదని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీ, సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్లు, కమిషనరేట్ల నుంచి అధికారిక విజ్ఞప్తి వచ్చినప్పుడు మాత్రమే ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే శిథిలావస్థ భవనాలను తొలగిస్తున్నట్లు వివరించింది. కూలిపోయే ప్రమాదంలో ఉన్న భవనాల్లో హాస్టళ్లు నడపడం నిబంధనలకు విరుద్ధమని, విద్యార్థుల భద్రత దృష్ట్యా వాటిని డిసెంబర్ 31 లోగా సురక్షిత ప్రాంతాలకు మార్చాలని ఇప్పటికే గడువు ఇచ్చిన విషయాన్ని హైడ్రా గుర్తుచేసింది. ఈ క్రమంలో ఎవరైనా హైడ్రా పేరు చెప్పి భయపెట్టినా, డబ్బులు డిమాండ్ చేసినా ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లించవద్దని ప్రజలకు సూచించింది. అలాంటి వారి మాటలను నమ్మకుండా వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌లో గానీ, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కార్యాలయంలో గానీ, హైడ్రాకు నేరుగా ఫిర్యాదు చేయాలని కోరింది. బాధితులు నిర్భయంగా సమాచారం ఇచ్చేందుకు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064, హైడ్రా కంట్రోల్ రూం టోల్‌ఫ్రీ నంబర్ 1070 అందుబాటులో ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు.

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
3
శనివారం 10.10.2026
www.kalamjyothi.com

హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

- సర్కార్ దవాఖానాల్లో మెరుగైన వైద్యం అందించాలి
- ఎన్సీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు



కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం (అక్టోబర్ 09) : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ప్రభుత్వం వెంటనే స్పందించి మౌలిక వసతులు కల్పించాలని ఎన్సీపీ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎన్డీఏ మహాకూటమి, ఎన్సీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, సరిపడా మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సౌకర్యం, సరైన నివాస గదులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ఇటీవల కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న ఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆహార నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సంబంధిత అధికారులు ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు.

పేదలకు వైద్యం అందని ద్రాక్ష కావద్దు

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు వైద్యం అందని ద్రాక్షగా మారకూడదని మద్ది శెట్టి సామేలు అన్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో ఉచితంగా, నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన మందులు, తగిన సంఖ్యలో వైద్యులు, సిబ్బంది, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్కార్ దవాఖానాల్లో మెరుగైన వైద్యం అందించి సామాన్య ప్రజలకు అండగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కలెక్టర్లకు వినతిపత్రాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే సోమవారం నిర్వహించే ప్రజావాణి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎన్సీపీ, ఎన్డీఏ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఈ సమస్యలను ప్రాధాన్యతగా పరిగణించి విద్యార్థుల సంక్షేమం, పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

మెరుగైన వైద్య విద్యను అందించాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా



కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 10) : ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పన, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు అవసరమైన ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చినప్పుడే వారి సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. వైద్య కళాశాలలోని విద్యార్థుల సంఖ్య, వారి విద్యా సంబంధిత విషయాలను అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటి కప్పుడు నిర్దేశిత పరీక్షలను నిర్వహిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆయా విభాగాల్లో అవసరమైన వైద్య సేవలను అందించేందుకు కావలసిన పరికరాలన్నీ ప్రాధాన్యత క్రమంలో సమకూర్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ రాజేందర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, డిసిహెచ్ఓ కాశీనాథ్, ఇతర అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

డీఏ బకాయిలు ఒకేసారి చెల్లించాలి

ఎస్జీటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ పటేల్



కలంజ్యోతి, నర్సాపూర్ (అక్టోబర్ 10) : తెలంగాణ రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన కరువు భత్యం (డీఏ) బకాయిలను వాయిదాల పద్ధతిలో కాకుండా ఒకేసారి చెల్లించాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం (ఎస్జీటీయూ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఇటీవల రెండు డీఏ వాయిదాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతించదగినదే అయినప్పటికీ, వాటికి సంబంధించిన బకాయిలను దీర్ఘకాలిక వాయిదాల్లో చెల్లించాలనే నిబంధన ఉద్యోగులకు పూర్తి స్థాయిలో ఆర్థిక ప్రయోజనం చేకూర్చదని స్పష్టం చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, కుటుంబ నిర్వహణ ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య ఖర్చుల నేపథ్యంలో రావాల్సిన బకాయిలు ఉద్యోగుల కుటుంబాలకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉద్యోగుల శ్రమకు ప్రతిఫలంగా రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను దీర్ఘకాలం పాటు వాయిదాల్లో కాకుండా ఒకేసారి అందించడం ద్వారా వారికి తక్షణ ఆర్థిక ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించిన డీఏ బకాయిల్లో ప్రాన్ ఖాతాలకు జమ చేయాల్సిన మొత్తాన్ని నిబంధనల ప్రకారం జమ చేస్తూనే, మిగిలిన బకాయిలను నెలవారీ వాయిదాల్లో కాకుండా ఒకే విడతలో చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వారి హక్కని, వాయిదాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితిని నివారించి సీపీఎస్ ఉద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.



అన్నదాతలను నట్టేట ముంచారు

బీజేపీ నేతలు





కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 09) : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అన్నదాతలను నట్టేట ముంచుతోందని బీజేపీ నేతలు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీ నర్సయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆరోపించారు. రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి కన్వీనర్‌గా, జిల్లా అధ్యక్షులు దండు కిషన్ అధ్వర్యంలో ఖమ్మం హైవే రోడ్డులోని తిమ్మాపురం సబ్‌స్టేషన్ వద్ద రైతులు, బీజేపీ కిసాన్ మోర్చా శ్రేణులు శుక్రవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందేదని, ప్రస్తుతం విద్యుత్ కోతల వల్ల వరి, పత్తి పంటలు నిలువునా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రివేళల్లో కరెంట్ కోసం రైతులు పొలాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందని పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఫసల్ బీమాను అమలు చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సబ్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత, అరెస్టులు

తిమ్మాపురం సబ్‌స్టేషన్ ఎదుట చేపట్టిన ధర్నాను పోలీసులు అడ్డుకోవడంతో బీజేపీ నాయకులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా, పోలీసులు పలువురు బీజేపీ ముఖ్య నేతలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



'విజ్ఞాన్'లో బతుకమ్మ సంబురాలు

కలంజ్యోతి, హన్మకొండ (అక్టోబర్ 10) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విజ్ఞాన్ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. కాసాల శివారులోని విజ్ఞాన్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొనగా, ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలలో పాల్గొన్నారు. విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ ఆడుతూ పండుగ గొప్పతనాన్ని చాటిచెప్పడంతో పాఠశాల ఆవరణ అంతా సందడిగా మారింది. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల వైభవానికి ప్రతీక అని తెలిపారు. విద్యార్థుల్లో ఐక్యత, సామాజిక విలువలు, ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
4
శనివారం 10.10.2026
www.kalamjyothi.com



ఘనంగా బొడ్డెమ్మ నిమజ్జనం



కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 09) : పూలు, మట్టి, ప్రకృతిని గౌరవిస్తూ తరతరాలుగా కొనసాగుతున్న జానపద సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అక్కల్ చెడ గ్రామానికి చెందిన అంగన్ వాడీ హెల్పర్ పెండ్యాల జ్యోతి తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని, అక్కల్ చెడా, పాత ముగ్ధంపురం గ్రామంలో బొడ్డెమ్మ నిమజ్జన వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి బొడ్డెమ్మను పూలతో అందంగా అలంకరించి, భక్తి పాటలు పాడుతూ పూజలు చేశారు. అనంతరం డప్పు చప్పుళ్లు, కోలాట నృత్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి జలాశయంలో నిమజ్జనం చేశారు. చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ పాటలు, జానపద గీతాలు ఆలపిస్తూ కోలాటాలు ఆడటంతో గ్రామంలో సందడి నెలకొంది. ఈ నిమజ్జన కార్యక్రమంలో నసుమాస రాధిక, నాంపల్లి సువర్ణ, యాకంత, శారద, సునీత, రాజమాత, నాగమణి, పెండ్యాల రజిత, త్రిలోక్య, పద్మ, పడిదం మౌనిక, ఉసిల్ల పిల్ల, చిన్నారులు పాల్గొన్నారు.

నేడు ఇండియా కూటమి నిరసన ర్యాలీ



కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 09) : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా ఉందని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. స్థానిక మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌక్ నుండి ఉదయం 11 గంటలకు ర్యాలీ ప్రారంభమై ఆర్డీవో కార్యాలయం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ నిరసన పాదయాత్ర ర్యాలీలో ఇండియా కూటమి నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



సాంకేతికతపై మరింత పరిజ్ఞానం అవసరం

ఎస్పీ జానకి షర్మిల



కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 10) : పోలీసులు ప్రతి కేసులో సరైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా పనిచేయాలని ఎస్పీ జానకి షర్మిల ఆదేశించారు. దీర్ఘకాలిక పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని, సిసిటిఎన్ఎస్ 2.0 లో కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. అలాగే ఈసాక్ష్య, ఆన్‌సైట్, జీరో ఎఫ్ఐఆర్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. దర్యాప్తులో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ఈసాక్ష్య ద్వారా సాక్ష్యాధారాల సేకరణ, భద్రపరచడంలో నిబంధనలు పాటించాలని సూచించారు. ఆన్‌సైట్ విధానంలో అవసరమైన వివరాలను క్షేత్రస్థాయిలో నమోదు చేయాలని, జీరో ఎఫ్ఐఆర్ విధానంపై అవగాహనతో వ్యవహరిస్తూ బాధితులకు తక్షణ న్యాయం అందేలా చూడాలని ఆదేశించారు. దసరా, బతుకమ్మ పండుగలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకునేలా ముందస్తు భద్రతా ప్రణాళిక రూపొందించాలని, రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు, బాలల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, అస్తి నేరాల నియంత్రణకు నిఘా పెంచాలన్నారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బాధితులు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించేలా ప్రచారం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఖైసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, గోవర్ధన్ రెడ్డి, సమ్మయ్య, సత్య నారాయణ, ప్రవీణ్, సాయి కుమార్, రవీందర్ నాయక్, దీపక్, మల్లేష్, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, డీసీఆర్‌బీ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

మూగు నాగరాజు శర్మ

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 10) : శ్రీ గంగాధర క్షేత్రంలో ఈ నెల 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు శ్రీ దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ వ్యవస్థాపకులు, ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ గంగాధర క్షేత్రంలో నిర్వహించబోయే దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. సర్పంచ్ మామిడి రాజు, ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ఈ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓగ్గు నర్సయ్య యాదవ్, మారుపాక అనిల్ కుమార్, వార్డు సభ్యులు రేగుల కార్తీక్, రాకం సుమన్, చేరాల వంశీ, అంతటి శ్రీకాంత్, మామిడి రాజు, కూనబోయిన రఘు, ఎర్రోజు రవితేజ, దెయ్యాల మహేష్, కట్ట ఎల్లారెడ్డి, నర్సయ్య పంతులు, ఎర్రోజు సంతోష్, సాదుల నిరంజన్, దయ్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సెర్ప్ సీసీ మాణిక్యం

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 09) : ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యతతో పాటు వివిధ ప్రభుత్వ బీమా, పొదుపు పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సెర్ప్ సీసీ మాణిక్యం సూచించారు. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఫ్ఎల్‌సీ భాస్కరచారి, సెర్ప్ సీసీ మాణిక్యం, సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ రమేష్ మాట్లాడుతూ నేటి డిజిటల్ కాలంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మోసపూరిత యాప్‌లు, డిజిటల్ అరెస్టుల పేరిట జరుగుతున్న మోసాలను వివరిస్తూ, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, పిన్ నంబర్లను ఎవరికీ చెప్పవద్దని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం మాణిక్యం మాట్లాడుతూ పీఎం సురక్ష బీమా, జీవనజ్యోతి, అటల్ పెన్షన్, సుకన్య సమృద్ధి, యూపీఐ, నెట్ బ్యాంకింగ్ లావాదేవీలపై సమగ్ర సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ వీవోలు శ్రీలత, రాధిక, సీఏ రమ, ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, కళాకారులు రాజేందర్, కనకరాజు, మహిళలు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి



కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
శనివారం 10.10.2026
5
www.kalamjyothi.com



తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ

నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి



కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 09) : తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, విశిష్ట జీవన విధానానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ పేర్కొన్నారు. నర్సంపేట పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, ప్రముఖ విద్యావేత్త గుడిపూడి అరుణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కౌన్సిలర్లు బాణాల ప్రసన్న శ్రీనివాస్, శ్రీరామోజు రోజారాణి, పొన్నాల మనీషా ప్రకాష్ పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి అతిథులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.

సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ ముఖ్యం..

ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసిందని చైర్‌పర్సన్ తెలిపారు. భావితరాలకు మన సంస్కృతి విశిష్టతను తెలియజేయడంలో పాఠశాలల్లో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. విద్యార్థుల్లో మన సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ విద్యా శ్రీధర్, ప్రిన్సిపల్ అమర్నాథ్, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, అకాడమిక్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, అకాడమిక్ డీన్ చిరంజీవి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గ్రామ పాలనలో సిబ్బంది సేవలు కీలకం

సర్పంచ్ ననుమాస కరుణాకర్

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 09) : గ్రామ పాలనలో పంచాయతీ సిబ్బంది సేవలు ఎంతో కీలకమని, సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేస్తూ గ్రామాభివృద్ధికి మరింతగా తోడ్పడాలని పాత ముగ్దంపురం గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉపసర్పంచ్ అల్వాల శ్రీనివాస్ ఆకాంక్షించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని పాత ముగ్దంపురం గ్రామపంచాయతీ పరిధిలో బతుకమ్మ, విజయదశమి పండుగలను పురస్కరించుకుని పంచాయతీ సిబ్బందికి శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతన వస్త్రాలను పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ కుమారి, వార్డు సభ్యులు కొయ్యల స్వప్న భాస్కర్, నాంపెల్లి సంపత్, కాట్టూరి లక్ష్మణ చారి, ధోనికల భార్గవ్, జన్నురమేష్, మదాసి అనిత, షేక్ ఆశీనా, జీపీవో మౌనిక, పంచాయతీ సిబ్బంది కల్వచర్ల సాంబయ్య, నాంపెల్లి కుమారస్వామి, నాంపెల్లి ఐలుమల్లు, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర కీలకం

సర్పంచ్ కముటం లావణ్య

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 10) : గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, పండుగల వేళ వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం ఆనందంగా ఉందని రహీంఖాన్‌పేట గ్రామ సర్పంచ్ కముటం లావణ్య రాములు పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం దసరా పండుగను పురస్కరించుకుని గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ ఆధ్వర్యంలో నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి పులి సంధ్య, వార్డు సభ్యులు కుస జ్యోతి, నాగుల సాయి, పెద్ది మారుతి, ఎనుగుల సుజాత, రాగుల కానుకవ్వ, వరాల రాజు, శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.



అందరి సహకారంతో గ్రామాభివృద్ధి

సర్పంచ్ సంగీత నర్సింలు

కలంజ్యోతి, నర్సాపూర్ : గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దల సహకారంతో దౌల్తాబాద్ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ సంగీత నర్సింలు తెలిపారు. హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలో శుక్రవారం నాలుగో వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాలనీవాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

కలెక్టర్ భవేశ్ మిశ్రా



కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 10) : నిర్మల్ జిల్లా సమగ్ర అభివృద్ధిలో భాగంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను కోరారు. నిర్మల్ రైజింగ్-2047 లక్ష్యంగా స్థానిక వనరులను వినియోగించుకుంటూ కొత్త పరిశ్రమలు, వ్యాపారాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, అమూల్ సంస్థను ఆదర్శంగా తీసుకొని జిల్లాలో పాల ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లభించే వనరులతో వినూత్న వ్యాపారాలను ప్రారంభించేలా చూస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఎల్‌డీఎం రామ్ గోపాల్, పారిశ్రామికవేత్తలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'శ్రీవాణి'లో బతుకమ్మ వేడుకలు

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 10) : పండుగల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చని శ్రీవాణి పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, గణగోని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీవాణి పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ఆవరణ బతుకమ్మలతో, పూల అందాలతో పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి పట్ల అవగాహనను, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించేలా కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో శిల్ప, సుస్మ, మౌనిక, స్వర్ణ, స్వప్న, రవళి, కరుణ, రేణుక, ఇన్నిరా, శ్రీలత, అనిత, ప్రతిభ, ఆకాంక్ష, బాబు, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
6
శనివారం 10.10.2026
www.kalamjyothi.com



రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

కలంజ్యోతి, సంగెం (అక్టోబర్ 09) : రైతుల సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. సహకార సంఘాలు రైతులకు నిరంతరం అండగా నిలుస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. సంగెం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్‌పర్సన్ జనగాం విజయ రమేష్, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు సంగెం బస్టాండ్ నుంచి నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులు కర్షకులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు.

సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించాలి..

రైతాంగానికి అవసరమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, ఇతర వ్యవసాయ సేవలను సకాలంలో అందించడంలో పీఏసీఎస్ సంఘాల బాధ్యత ఎంతో కీలకమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. సహకార సంఘాలను మరింత బలోపేతం చేసి, పారదర్శక సేవలతో అన్నదాతల కుటుంబాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ అంతిమ లక్ష్యమని ఆయన వివరించారు. రైతులకు మెరుగైన సేవలందిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడంలో పాలకవర్గం చొరవ చూపాలని పిలుపునిచ్చారు.



గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్

కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 09) : గ్రామస్థాయి నుంచి యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, మండల అధ్యక్షుడు బొంత రంజిత్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మండలంలోని పలు గ్రామాల్లో నూతన యూత్ కాంగ్రెస్ కమిటీలను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురిజాల, లక్నేపల్లి, రామావరం, చిన్నగురిజాల, జీజీఆర్ పల్లి గ్రామాలకు చెందిన నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ బాధ్యులకు వారు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, కాంగ్రెస్ ప్రజా పాలన, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని యువ కార్యకర్తలకు సూచించారు.

నూతన కమిటీల ఎన్నిక పూర్తి..

గురిజాల అధ్యక్షుడిగా మంచిగా శ్రావణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్రా హరీష్, ఉపాధ్యక్షుడిగా ఎడ్ల కిషోర్, ప్రధాన కార్యదర్శిగా అల్లి హేమంత్, మీడియా కోఆర్డినేటర్‌గా సమ్మెట మోహన్ ఎన్నికయ్యారు. లక్నేపల్లి అధ్యక్షుడిగా గొట్టపర్తి శ్రవణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లింగాల వీరన్న, ఉపాధ్యక్షుడిగా ఎండి ఫిరోజ్, ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల సాయి, మీడియా కోఆర్డినేటర్‌గా తూర్పాటి మునేందర్ నియమితులయ్యారు. రామావరం అధ్యక్షుడిగా నకిరబోయిన ఉదయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాస్ విజయ్, ఉపాధ్యక్షుడిగా ఆరెపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శిగా ఆరెపల్లి రఘు, మీడియా కోఆర్డినేటర్‌గా జినుకల పవన్ కుమార్ ఎన్నికయ్యారు. చిన్న గురిజాల అధ్యక్షుడిగా మిట్టపల్లి అనిల్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సొల్లంకి వినయ్, ఉపాధ్యక్షుడిగా పుట్ట సతీష్, ప్రధాన కార్యదర్శిగా ధారబోయిన ప్రశాంత్, మీడియా కోఆర్డినేటర్‌గా అమ్మిరెడ్డి రాజు బాధ్యతలు చేపట్టారు. జీజీఆర్ పల్లి అధ్యక్షుడిగా కత్తుల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దగ్గుల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా ఇంజపెల్లి నాగరాజ్, ప్రధాన కార్యదర్శిగా మంద వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి కిరణ్ గౌడ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.





ఓటర్ నమోదును వేగవంతం చేయాలి

పెండెం రామానంద్

కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 09) : పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతు ప్రకటించి గెలుపునకు సహకరించాలని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘ బాధ్యులను కోరారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్ నమోదు సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్‌తో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల నర్సంపేట కోఆర్డినేటర్ పబ్బతి సతీష్‌రెడ్డి, ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మెట్టు రమేష్ పాల్గొని ఓటర్ నమోదుపై దిశానిర్దేశం చేశారు.

నేడు యాదవ మహాసభ ఎన్నిక సమావేశం

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 10) : యాదవ సమాజ ఐక్యత, ఆత్మగౌరవం, అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం అందరం ఐకమత్యంతో ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి కృషి చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు పిలుపునిచ్చారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కార్యవర్గ సభ్యుల ఎన్నిక సమావేశం ఈ నెల 11న ఆదివారం ఉదయం 11:00 గంటలకు మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల యాదవ నాయకులు, యాదవ సంఘం పెద్దలు, యువ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో తప్పనిసరిగా హాజరై మండల కార్యవర్గ సభ్యుల ఎన్నిక సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.



ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొన్న బైక్

ఒక్కరు మృతి

కలంజ్యోతి, ఖానాపూరం (అక్టోబర్ 09) : ఖానాపురం మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతిపేట గ్రామానికి చెందిన కల్వాల వీరాస్వామి (48) మృతి చెందారు. పెట్రోల్ బంక్ ఎదురుగా నిలిపి ఉన్న టిప్పర్‌ను ద్విచక్ర వాహనంతో ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన వీరాస్వామి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. వీరాస్వామి 25 ఏళ్లుగా లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. వీరాస్వామి మృతితో భూపతిపేటలో విషాదం నెలకొంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు విచారణ చేపట్టారు.

కలం జ్యోతి
తెలుగు దినపత్రిక

సవాల్ తో కూడిన పాత్రలు రావడం అదృష్టం

విభిన్నమైన, సవాలుతో కూడిన పాత్రలు లభిస్తుండటం ఎంతో సంతోషంగా ఉందని, తనను తాను అదృష్టవంతురాలిగా భావిస్తున్నానని నటి అదా శర్మ పేర్కొన్నారు. జాతీయ అవార్డు గ్రహీత, దర్శకుడు బి.ఎం. గిరిరాజ్ రూపొందించిన 'కమరస' పాన్ ఇండియా చిత్రంలో ఆమె దేవి పాత్రలో నటించారు. గురు దేశ్‌పాండే, విక్రమ్ ఆర్య సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో ప్రజ్వల్ దేవరాజ్, కార్తిక్ మహేష్, హెబ్బా పటేల్ కీలక పాత్రలు పోషించారు. ఈ థ్రిల్లర్ పాత్రకు తనను ఎంపిక చేసినందుకు దర్శక నిర్మాతలకు అదా శర్మ ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా డిసెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed and Published by PENDYALA JYOTHI on behalf of PENDYALA JYOTHI, Printed at Rudra Kakatiya Printers and Graphics H.no.183/85/12/38, Somidi Road, Kazipet, Warangal, 506003., Published at H.No. 30/1/426, Madikonda, Kazipet, Hanumakonda District. Telangana, 506142, Editor : RAMESH PENDYALA. Ph : 9494 009 003.